**నల్లగొండ జిల్లాలో వైద్య రంగం పటిష్టం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**


వివరాలు మెయిన్‌లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 26 ఆగస్టు, 2025 | పేజీలు : 06


# వారంలోగా అర్జీలు పరిష్కారం

### సూర్యాపేట కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలని, లేదంటే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ హెచ్చరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ కొన్ని శాఖల్లో ఎక్కువ రోజుల నుండి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాంటి శాఖల అధికారులు వారం రోజుల్లో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులన్నింటిని పరిష్కరించాలని, లేనట్లయితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు సమస్యల పరిష్కారంతో పాటు, ప్రభుత్వ పథకాల సక్రమ అమలుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని, తనకు ప్రతి రోజు నివేదికలు సమర్పించాలని అదేశించారు. సోమవారం భూములకు సంబంధించి 38 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు11, జిల్లా, ఇతర అధికారులకు 47 ఫిర్యాదులు, మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయని, వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నింటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డిఆర్‌డివో వివి అప్పారావు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ‘ప్రజావాణి’తోనే భరోసా

### నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** ప్రజావాణిలో స్వీ కరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సో మవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారు కు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్‌డిఓలు రమణారెడ్డి, శ్రీదేవి, అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు.

### మెటీరియల్ లో ఇబ్బందులు కలుగకుండా చొరవ తీసుకోవాలి

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మెటీరియల్ విషయాలలో ఇబ్బందులు కలుగకుండా నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి చొరవ తీసుకోవాలని ఇలా త్రిపాఠి చెప్పారు.సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

# ర్యాగింగ్ చట్టంపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసు అధికారులు ర్యాగింగ్ నిరోధక చట్టం, ఫోక్సో చట్టం గురించి సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానమ్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసుశాఖ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రహత్‌ఖానమ్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉండాలని, స్నేహభావం, సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఫోక్సో చట్టం గురించి తెలియచేసి ప్రతి విద్యార్థి అవగాహనతో కూడిన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పోస్టర్లు, కరపత్రాల పంపిణి ద్వారా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సారూ! మా మొరను ఆలకించరూ..


ప్రజావాణికి తరలివచ్చిన బాధితులు

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతి సోమవారం ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బాధితులు తరలివచ్చి తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొన్ని సమస్యలను అక్కడికక్కడ పరిష్కరించి, మరి కొన్ని సమస్యలను మాత్రం సంబంధిత అధికారులకు ఆదేశించారు.

### నా ఇల్లు నాకు ఇప్పించండి



మేము వయోవృద్ధులము. మా దగ్గర ఎలాంటి నికర ఆదాయం లేదు. మాకు ఉండడానికి ఇల్లు లేక, బయట కిరాయికి ఉంటున్నాము. మా చిన్న కుమారుడు నా పేరుమీద గల ఇంటిలో ఉంటూ, నన్ను మాత్రం బయట ఉంచుతూ మమ్మల్ని వృద్ధాప్యంలో నరకయాతన పెడుతున్నాడని సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 ప్రకారం నాపేరుమీద గల ఇల్లును నా కుమారుడు కోడలు నుండి నాకు తిరిగి ఇప్పించి తమకు న్యాయం చేయాలనిమిర్యాలగూడ హౌసింగ్‌బోర్డ్ కాలనీకి చెందిన ఇంజం చంద్రకళ భర్త రమణారెడ్డి కలెక్టర్ ను కోరారు.

### అబార్షన్ చేయించిన భర్తపై చర్యలు తీసుకోవాలి



తనకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టినారని నా భర్త నవీన్ మా అత్త సైదమ్మ, మా మామ నాగయ్య, నా భర్త వాళ్ళ అక్క విజయలక్ష్మి, తన భర్త నాగేందర్ సూటిపోటి మాటలతో నిరంతరం తనను వేధింపులకు గురి చేస్తున్నారని నందిపాడు కు చెందిన సిగపట్ల మౌనిక కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన తర్వాత మళ్ళీ నేను గర్భము దాల్చినని తనకు 4వ నెలలో సరిత హాస్పిటల్ లో స్కానింగ్ చేయించి బిడ్డ ఆరోగ్యముగా ఉన్నారని చెప్పి ఖమ్మం తీసుకెళ్ళి మళ్ళి పెద బంగ్లా ప్రక్కన ఉన్నఒక తండాలో టివిలో స్కానింగ్ చేయించి గర్భ నిర్ధారణ పరీక్ష చేయించి ఆడపిల్ల అని నిర్ధారించడంతో అబార్షన్ చేయించారని పెర్కోన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### మూడు చక్రాల బ్యాటరీ వెహికల్‌ని ఇప్పించండి



రెండు కాళ్లు చేతులు వంకర పోయి నడవ లేని స్థితిలో ఉన్నానని తనకు మూడు చక్రాల బ్యాటరీ వెహికల్ ని మంజూరు చేయించాలని త్రిపురారం మండలం హర్జా తండ కు చెందిన ధనావత్ సేవా కలెక్టర్ ను కోరారు. ఫ్లోరిన్ వల్ల చిన్నప్పటి నుంచి రెండు కాళ్లు చేతులు వంకర్లు పోయాయని ఎటు వెళ్లాలన్న నడవలేక పోతున్నానని తనకు సహాయం చేసే వారు ఎవరు లేరని అధికారులు స్పందించి తనకు మూడు చక్రాల బ్యాటరీవెహికల్ఇప్పించిఆదుకోవాలన్నారు.

### కొడుకులు చేరదీయడం లేదు



తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని తాను సంపాదించిన భూమిని ఇల్లును తీసుకొని తనుపట్టించుకోవడంలేదని తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన ఏపూరి లక్ష్మమ్మ కలెక్టర్కు మొరపెట్టుకున్నారు. తాను వృద్ధురాలునని నేను సంపాదించిన ఆస్తిని ఇద్దరు కొడుకులు పంచుకొని తనను బయటకు గెంటేసి తనకొచ్చే పింఛను కూడా తీసుకొని ఇంట్లోకి రానీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.



## ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి

**ప్రజాపక్షం/మోతె:** గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మకు బోనం ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అందరం కులాలకు అతీతంగా గ్రామదేవతలను పూజిస్తూ ఐక్యంగా ఉండాలన్నారు. అనంతరం మహిళలు ఇంటి ముందు దొడ్డి ముత్యాలమ్మకు పూజలు చేసి, ఇంటి నుండి బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి పందిలపల్లి పుల్లారావు, నందిగామ కృష్ణారెడ్డి, కిషన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సతీష్ బాబు, గౌని గోపాల్, బుర్ర మధుసూదన్, కాంపాటి జానయ్య, పుల్లయ్య, కాంపాటి వెంకన్న, వీరస్వామి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన ఉండారి రామకృష్ణ భార్య ప్రీతి కొన్ని రోజుల క్రితం ఏరియా హాస్పిటల్‌లో డెలివరీ అయ్యింది. అనంతరం శ్వాస ఆడక పోవడంతో ఇబ్బంది పడుతూ గాంధీ ఆసుపత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తన ఫౌండేషన్ తరఫున రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, ఏజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మత్తులో జోగుతున్న సుందర్‌నగర్ యువత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మద్యం, గంజాయి మత్తులో పట్టణంలోని సుందర్‌నగర్ యువత జోగుతున్నారని సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుందర్‌నగర్ కాలనీలో బెల్టు షాపులు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గంజాయి, మద్యంతో యువకులు నిత్యం మత్తులో జోగుతున్నారని, యువకులు రాత్రి సమయంలో కాలనీకి వచ్చి, పోయే వారి దగ్గర నుంచి దౌర్జన్యంగా వసూలు చేస్తూ హంగామా చేస్తున్నారని ఆరోపించారు. కొందరు పోకిరీలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాలనీకి సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాలనీలో పోకిరీల ఆగడాలను అరికట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, బొంగరాల వెంకటయ్య, మల్లమ్మ, కొండలు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# 195 మందికి ఉచిత కంటి పరీక్షలు



**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరూ కూడా కంటి సమస్యతో బాధపడవద్దు అనే ఉద్దేశంతో మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్ తో పాటు అవసరం ఉన్న వారికి కళ్ళ అద్దాలను అందచేయించడం జరుగుతుందని బంగారిగడ్డ మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పల్లె వెంకన్న అన్నారు. మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో ఈ నెల 3వతేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో 646మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో 195 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించగా మిగతా 205 మంది కళ్లజోడు అవసరం అని డాక్టర్లు నిర్ధారించారు. సోమవారం బంగారిగడ్డలో 70మందికి ఉచితంగా కళ్ల జోడులను పార్టీనాయకులతో కలిసి అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఇర్గి రాజు, ఏఎంసి డైరెక్టర్ తలారి నర్సింహ్మా, దేవాలయ డైరెక్టర్ బోయినల్లి రాములు , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి చెన్నయ్య , సుంకరి యాదయ్య, బొడ్డు ముత్తయ్య , సుంకరి శివనారి, బోయపల్లి సైదులు, బొడ్డు ప్రభాకర్, ఇర్గి సాల్మన్ , ఇర్గి నర్సింహ్మా, మాదగోని భూస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మంటపాలకు అనుమతులు తప్పనిసరి



**ప్రజాపక్షం/చింతపల్లి :** గణపతి మండపం ఏర్పాటు కోసం నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని స్థానిక ఎస్సై రామ్మూర్తి కోరారు. విద్యుత్ అధికారుల అనుమతి తీసుకొని, మండలపం ఏర్పాటులో రోడ్లను బ్లాక్ చేయొద్దన్నారు. డిజెలకు అనుమతి లేదని, రాత్రి పది దాటితే మైక్‌లు వాడొద్దన్నారు. మండపం దగ్గర పరిశుభ్రతను పాటించి, మండప నిర్వాహకుల వివరాలు స్పష్టంగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం, పోలీసు శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే వినియోగించాలన్నారు. శాంతియుత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలని, పోలీసు శాఖ ఇచ్చిన అనుమతి పత్రాన్ని మండపంలో ప్రదర్శించాలని ఎస్సై రామ్మూర్తి కోరారు.

## నైతిక విలువలతో ఉత్తమ భవిష్యత్తుకు బాటలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ భవిష్యత్తును నిర్మాణం చేసుకోవచ్చని ఇంపాక్ట్ ట్రైనర్, ప్రముఖ మోటీవర్ ప్రవీణ్ అన్నారు.సోమవారం స్థానిక మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ వికాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. చదువుకునే వయస్సులో చెడు మార్గాలను ఎంచుకోకుండా ఉత్తమ మార్గాలను ఎంచుకోవడం ద్వారా తమ వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. తమ పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు తమ జీవితాలను పణంగా పెట్టి చదివిస్తారని వారి కష్టం పిల్లల విజయవంతో తల్లిదండ్రులు సంతోషపడ్తారని అన్నారు. అంనతరం మాదగ ద్రవ్యాల నియంత్రణ ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ భాస్కర వ్యవస్థాపక అధ్యక్షుడు ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, కర్ర రాంరెడ్డి, బిఎం.నాయుడు, ప్రిన్సిపాల్ అరుణకుమారి, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# దాడుల సంస్కృతికి కాంగ్రెస్ దూరం



### సింగరాజుపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాల్లో జరిగిన ఘర్షణలు వ్యక్తిగతం

**ప్రజాపక్షం/డిండి:** రాజకీయల్లో దాడుల సంస్కృతి సరికాదని, కాంగ్రెస్ పార్టీ దాడుల సంస్కృతిని ప్రోత్సహించదని డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు (డివిఆర్) అన్నారు. సోమవారం డిండి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిండి మండలంలోని సింగరాజుపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాల్లో జరిగిన గొడవలు, ఘర్షణలు వ్యక్తగత గొడవలు, అన్నదమ్ముల మధ్య భూ తగదాలని కాంగ్రెస్ పార్టీకి ఈ ఘర్షణల్లో ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు. కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం వ్యక్తిగత తగాదాలకు రాజకీయ రంగు పులమడం తగదన్నారు. ప్రశాంతంగా ఉన్న డిండి మండల రాజకీయాలను కావాలని కొందరు రాజకీయ పార్టీలకు ప్రమేయం ఉన్నట్లు సృష్టించడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఇలాంటి ప్రయత్నాలను ఏ పార్టీ వారైనా మానుకోవాలని కాంగ్రెస్ పార్టీపై బురద జల్లితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు సాయి, కాంగ్రెస్ నాయకులు ఖలీం, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన గద్వాల బ్రదర్స్

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన రామగిరి శ్రీరాములు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య మార్గదర్శకంలో కృష్ణారెడ్డి ఆదేశానుసారం సోమవారం ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ శ్రీరాములు కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల సినియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తయ్య మరణంపై సంతాపం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి జాగటి ముత్తయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. అనారోగ్యంతో మరణించిన జాగటి ముత్తయ్య పార్థివ దేహానికి ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సిఏపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యానాయక్, మాజీ ఎంపిటిసి రాణిరాజునాయక్, ఏకుల సురేష్, రాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంప చెట్లు తొలగింపు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల పరిధిలోని చెన్నమనేనిపల్లి గ్రామ పంచాయతీలో రమావత్ తండా నుండి జటావత్ తండా వరకు, చెన్నమనేనిపల్లి నుండి జటావత్ తండా వరకు రహదారుల వెంబడి సుమారు రెండు కిలో మీటర్ల వరకు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా కంప చెట్లు పెరిగాయి. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు మైనంపాటి అశ్వీన్‌రెడ్డి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్ళగా ఆమె ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకువెళ్ళడంతో ఎంఎల్‌ఏ ఆదేశానుసారం మాజీ ఎంపిపి తన సొంతఖర్చులతో కంప చెట్లను జేసిబితో తొలగింపజేశారు. సమస్య పరిష్కరించినందుకు తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బజాజ్ సర్వీస్ షోరూం ప్రారంభం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట పట్టణంలోని కలెక్టరేట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బజాజ్ బైక్ సర్వీస్ షోరూంను ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా సరికొత్త హంగులతో కూడిన సర్వీస్ షోరూం సూర్యాపేటలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్‌అలీ, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు ధారావత్ వీరన్ననాయక్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, కక్కిరేణి శ్రీనివాస్, పొలగాని బాలుగౌడ్, గుణగంటి వంశీధర్, వేములకొండ పద్మ, డిసిసి కార్యదర్శి రుద్రంగి రవి పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/చింతలపాలెం:** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అభివృద్ధి పదంలో నడుస్తాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి అన్నారు. సోమవారం నక్కగూడెంలో నూతనంగా హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిమాట్లాడారు.నాయకులునందిరెడ్డి ఇంద్రారెడ్డి, తోట అంజయ్య, పెద్దోజు శంకరచారి, జామా చొక్లానాయక్, బాదె కాశయ్య, చిలకల శ్రీనివాసరెడ్డి,లకావత్‌సైదులు,దేశినేనిరామారావు, నాగేశ్వరరావు, లాలు, రుక్కానాయక్,పప్పుజాన్,తొండపు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## అప్పులు తెచ్చి పనులు చేశాం..బిల్లులు రాలే

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండల పరిధిలో ఆయా గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు చేసి సంవత్సరం గడుస్తున్నా నేటికి బిల్లులు రాలేదని, గత సంవత్సరంలో గ్రామాలలో ఉన్న పాఠశాలలను రిపేర్ పనులు, నీటి వసతి, టాయిలెట్స్ కట్టించి సంవత్సరం గడుస్తున్నా ఇంత వరకు బిల్లులు రాకపోవడంతో వడ్డీలకు తెచ్చి పనులు చేయించిన వడ్డీలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పనులు చేసిన వారు చెబుతున్న పరిస్థితి. ఇట్టి విషయమై కలెక్టర్ దృష్టికి బిల్లుల విషయం తీసుకెళ్ళగా నేటికి బిల్లులు రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగిన పరిస్థితిలో మార్పులేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు నిర్వహించిన వారికి వెంటనే బిల్లులు విడుదల చేయాలని వారు వేడుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై స్పందించి చేసిన పనులకుబిల్లులు మంజూరు చేయాలని కోరుకుంటున్నారు.

## పెన్షన్ విధానం రద్దు సరైనది కాదు

**ప్రజాపక్షం/చిట్యాలః** సుమారు 30 సంవత్సరాల పాటు విద్యార్థులకు సేవలందించే ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని రద్దు చేయడం సరైన చర్య కాదని టిఎస్ పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో సోమవారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ కోసం సెప్టెంబర్ 1న చేబట్టబోయే మహాధర్నా గోడ పత్రికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల సాధన కోసం చేస్తున్న ఈ పోరాటానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ధర్నాలో పాల్గొని మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు బాదం భిక్షపతి, జిల్లా నాయకులు అంబటి సత్తయ్య, నాయకులు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పనకంటి వెంకటరావు, కందిమళ్ళ యశోదరారెడ్డి, బచ్చు లుకేందర్‌రెడ్డి, పల్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, రేబల్లె శరత్, మిద్దెల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకై పునరంకితమవుదాం



**ప్రజాపక్షం/దేవరకొండ:** కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సినియర్ నాయకులు కాటం పెద్ద లక్ష్మయ్య 2వ వర్ధంతి సందర్భంగా సోమవారం పడమటిపల్లి గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద పెద్ద లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ గ్రామ కార్యదర్శి పల్లా రంగారెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల ఆశయాలను కొనసాగించడం కొరకు వారి పోరాట స్పూర్తిని అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు. లక్ష్మయ్య ఆశయ సాధన కోసం పునరంకితం అవ్వాలని కోరారు. సిపిఐ పార్టీ క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనం అని లక్ష్మయ్యతో పాటు ఆయన కుటుంబం ఇప్పటికి కమ్యూనిస్టు పార్టీలో ఉండడం గర్వకారణం అని వారు అన్నారు. ఈకార్యక్రమంలో శాఖ సహాయ కార్యదర్శి కాటం గోవర్ధన్, నాయకులు భారీములు, ప్రభాకర్, రాజు, మహేష్, హరికృష్ణ, భాస్కర్, కైలాసం, అయోధ్య, బక్కలయ్య, లక్ష్మయ్య, మహేష్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల వేతనాన్ని చెల్లించాలి



**ప్రజాపక్షం/మోతె:** గత ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వేతనాలను చెల్లించాలని మండల అద్యక్షులు కోరిపల్లి విక్రమ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని డిప్యూటి తహసిల్దార్ పుష్పాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరునెలలుగా రేషన్‌డీలర్లకు రావాల్సిన కమిషన్ రాకపోవడంతో డీలర్లు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలను చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు కుంట నారాయణరెడ్డి, మహేందర్, గోపయ్య, నాగేశ్వరరావు, గాంధీ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం కేంద్రంలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని సోమవారం బిజెపి వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అనేక సమస్యలు ప్రస్తావించారు. గ్రామాలలో డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఊరికి దగ్గరగా ఉన్న కాలువల వెంట కల్వర్టుల నిర్మాణం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల్లో, మరియు ఇతర గ్రామాలను కలుపుతూ ఉన్నటువంటి రోడ్లను పునరుద్ధరణ, మారమత్తులు వంటి అనేక సమస్యలను ప్రస్తావిస్తూ వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు అందించే ఉచిత విద్యుత్తు ఈ మధ్యకాలంలో తక్కువ సమయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నాణ్యమైన 24 గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలి లేనియెడల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, జిల్లా నాయకులు ఎలిమినేటి వెంకటేశం, కందుల తానీషా, రాచకొండ కృష్ణ, మందారపు రాములు, మందుల లక్ష్మి, మైసొల్ల రామ నర్సు, బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, మండల నాయకులు గంగాధరీ దయాకర్ ఉన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో గల స్థానిక సమస్యల గురించి భువనగిరి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. బొల్లపల్లి గ్రామంలో చిన్న ఏరు పై గల వంతెన నిర్మాణం చేయాలని కోరారు. నందనం నుండి బొల్లెపల్లి రోడ్డు మధ్యగల సిరివెనుకుంట చిన్నవాగు మీదుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. బియన్ తిమ్మాపురం భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరిలో జాప్యం జరుగుతుందని, దానిని సరిచేసి నిరు పేదలను గుర్తించగలరని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేశం, మట్ట ఆంజనేయులు గౌడ్, బూరుగు మణికంఠ, నల్ల మాస రాజు, బబ్బూరి శంకర్, భువనగిరి సిద్దు గౌడ్ పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహం నుండి ఎయిమ్స్ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పిట్టల అశోక్ మాట్లాడుతూ ఎయిమ్స్‌లో జరుగుతున్న అవినీతిని అరికట్టి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆసుపత్రి భవనం కోసం ఎంతో మంది రైతులు తమ భూములు కోల్పోయి వీధిన పడ్డారని వారికి నష్టపరిహారం చెల్లించకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పోవడంతో రైతులు వీదీన పడరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారు శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లాగారి శ్రీనివాస్, మండల్ నాయకులు అమృతం శివకుమార్, గుంటుపల్లి లక్ష్మీ నారాయణ, ఎండి మిట్టు పరంకుశం, దేవరకొండ శ్రీనివాస్, కట్ట వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామంలో కవి, గాయకుడు బండ్ల కృష్ణ స్వచ్ఛందంగా తన ఇంట్లో ఇటీవల ఏర్పాటు చేసిన అమ్మ గ్రంథాలయానికి విపంచి ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు సాహిత్య సామాజిక వేత్త ఆందోజు నాగభూషణం, ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ సంయుక్తంగా 200 పుస్తకాలు అందచేశారు. నాగభూషణం మాట్లాడుతూ పుస్తక పఠనం పెంచడానికి తన ఇంట్లోనే గ్రంథాలయం పేరిట బండ్ల కృష్ణ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఏర్పాటు చేసే వారికి విపంచి ఫౌండేషన్ ద్వారా పుస్తకాలు సమీకరణ చేస్తామన్నారు. పఠనం పెరగాలనే సంకల్పంతో విపంచి ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. జ్యోతిష్య పరిశోధకులు కూరెళ్ల నరసింహాచారి, భక్తి పాటల గాయకులు పాలోజు వెంకటాచారి, కట్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే కమిషన్లు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** రేషన్ డీలర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే కమిషన్లు ఐదు నెలలుగా విడుదల చేయడం లేదని మోటకొండూర్ మండలంలోని రేషన్ డీలర్ల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పద్ధతిలోనే రేషన్ డీలర్లకు కమిషన్లు ఒకేసారి విడుదల చేయాలని అన్నారు. కమీషన్లు విడుదల చేయకపోవడం వల్ల డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపి తాహసిల్దార్ నాగదివ్యకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మైసయ్య, మదార్, ఉపేందర్, విజయకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నెలల కమిషన్ విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** గత ఐదు నెలలుగా రేషన్ డీలర్ల కమిషన్ విడుదల కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోస్కొండ సంజీవరావు అన్నారు. సోమవారం బీబీనగర్ మండల రెవెన్యూ తహసిల్దార్‌కు 20 మంది రేషన్ డీలర్లతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వెంటనే విడుదల చేయాలని జిల్లా అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అనురాధ, ఎం బాలమణి, జేరిపోతుల జ్యోతి, సందెల శారద, శివకోటి ప్రభాకర్ చారి, ముత్యాలు, బాల మల్లేష్, బుర్రి రవి, రమేష్, ఎం.రవీందర్, కే.శారద తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలో కాటేపల్లి గ్రామంలో మదర్ డైరీ పాల కేంద్రంలో మూడు నెలలుగా ఆరు బిల్లులు బకాయి చెల్లించడం లేదు అని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న మదర్ డైరీలో సోమవారం కాటేపల్లి గ్రామ పాడి రైతులు నిరసన వ్యక్తం చేశారు. కాటేపల్లి మదర్ డైరీ చైర్మన్ సూదగాని విజయ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో పాడి రైతులకు బకాయిలు డబ్బులు మొత్తం చెల్లించాలని లేని పక్షంలో సొసైటీలో ఉన్న సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు, మాజీ మదర్ డైరీ చైర్మన్ శివరాత్రి రాములు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానుగుంటి కొమరయ్య, డైరెక్టర్లు గంధమల్ల ఎల్లయ్య గంధమల్ల, అనంతల సతీష్ రెడ్డి, సుధాగాని రమేష్ గౌడ్, కాను గుంటి సిద్దులు, మంత్రి దేవుడు కానుగుంటి రామ్ చంద్రు, అయిలయ్య, మామిడి మదర్ కొడుతాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం నాయకులు జీవిలికపల్లి వెంకటేష్ అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కుమ్మర సంఘం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. మోటకొండూర్ కుమ్మర సంఘం నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా జీవిలికపల్లి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కుమ్మర సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జివిలికపల్లి మల్లయ్య, జివిలికపల్లి యాదగిరి, పోతుగంటి బిక్షపతి, జివిలికపల్లి పాండు, జివిలికపల్లి శ్రీను, శనిగరం ప్రదీప్,పోతుగంటి సందీప్, జీవీలి కపల్లి శేఖర్, జివిలికపల్లి ప్రవీణ్ , కొరటూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా ఉంటే రాజీనామా చేసి సొంతంగా నిలబడాలి

## మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** నల్గొండ జిల్లా అంటేనే ఉద్యమాల జిల్లా అని అలాంటి జిల్లా నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి కావాలని అడుక్కుంటూ జిల్లా పరువు తీస్తున్నావని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాజీ ఎంపీ భారతీయ జనతా పార్టీ నాయకులు నరసయ్య గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో బిజెపి మండల నూతన కార్యాలయాన్ని సోమవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిని మనోహర్ రెడ్డి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బూర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం అడుక్కుంటున్న తీరు చూస్తుంటే జిల్లా ప్రజల పరువు తిస్తు, నల్లగొండ జిల్లా వాసులుగా మాకే సిగ్గనిపిస్తుందని జిల్లా, నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలపై పోరాడాల్సింది పోయి మంత్రి పదవి కోసం పాకులాడడం సరి కాదని గౌరవం లేని చోట ఉండడం ఎందుకు అని ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి సొంతంగా నిలబడాలని బూర నర్సయ్య హితవు పలికారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నేడు కొత్తగా ఓటు చోరీ అనడం సిగ్గు చేటని,రాహుల్ గాంధీ భారత దేశ రాజకీయ వ్యవస్థ పై దెబ్బకొట్టడానికి ఓటు చోరీ అని కొత్త నినాదం మొదలుపెట్టారన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయని, 8 మంది ఎంపీలు ఓటు చోరీతో గెలిచారనడం విడ్డూరంగా ఉందన్నారు. మరి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది కూడా ఓటు చోరీ ద్వారా వచ్చిందని విస్మరిస్తున్నారని తెలిపారు. దమ్ము దయ్యం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజీనామా చేయించి మరోసారి ఎన్నికలకు దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దూడల బిక్ష గౌడ్, నాయకులు రమణగోని శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు శాగా చెంద్ర శేఖర్ రెడ్డి, మాజీ వైకెఛైర్మెన్ బత్తుల శ్రీశైలం గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, బాల్యం వెంకట చలపతి, గుజ్జుల సురేందర్ రెడ్డీ, బత్తుల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఉడుగు యాదయ్యగౌడ్, మరియు మండల అధ్యక్షులు కైరం కొండా అశోక్, మున్సిపాలిటి అధ్యక్షులు కడారి కల్పన ఐలయ, ఉడుగు వెంకటేశం గౌడ్, మార్కొండేయ దేవాలయం అధ్యక్షులు గోశిక నరసింహం, ధర్మకర్త బడుగు శ్రీరాములు, ఉడుగు మల్లేశం, గుర్రం నర్సీమ్మ, అన్నమోని గోవింద్, దిండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మట్టి వినాయకుల పంపిణీ

**ప్రజాపక్షం/దేవరకొండ:** మంగళవారం ఉదయం దేవరకొండ మునిసిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను స్థానిక ప్రజలకు పంపిణిచేయనున్నట్లు మునిసిపల్ కమిషనర్ వై. సుదర్శన్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిధిగా హాజరై మట్టి వినాయకులను ప్రజలకు పంపిణి చేయనున్నట్లు తెలిపారు.

# యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియా సరిపడా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని మర్రిగూడ సిపిఐఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రైతులకు సరిపడ యూరియా అందించాలని మండల వ్యవసాయ అధికారి సహస్రకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో యాదయ్య, రామలింగ చారి, కృష్ణయ్య, జంగయ్య రాఘవేందర్, వెంకటయ్య, యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాలకు అనుమతి తప్పనిసరి



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం వినాయక నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని పోలేపల్లి గేట్ వద్ద గల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి డిండి సిఐ బీసన్న పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి చందంపేట మండలంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వహకులు మండపాలకు పోలీస్, విద్యుత్ అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంతో నవరాత్రులను నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల వద్ద గొడవలు సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఊరేగింపు సమయంలో డిజేలకు అనుమతి లేదని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు లోకేష్, నాగేంద్రబాబు, సిబ్బంది, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించాలని వినతి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ ఉమేష్ ని కలసి పట్టణంలోని కూరగాయల అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని వినతిపత్రం సమర్పించారు.మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని పలుమార్లు అధికారులను కలసి కోరగాచర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు, అంతేకాకుండా హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్ ను మూసివేయాలని కోరినా కూడా స్పందించడం లేదు అన్నారు చికెన్ సెంటర్ ను వచ్చే దుర్వాసన వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని లేనిచో పట్టణ ప్రజల సహకారంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగ రాజు, పాల్వాయి భాస్కర్ రావ్,బెక్కంటి గణేష్, యవ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఏర్పుల పరమేష్ నాయకులు వడ్డెగోని రామలింగం మేడబోయిన శేఖర్ లింగాల నవీన్ పాల్గొన్నారు.

# ఫ్యూచర్ స్టార్ టీం బెంచీలు బహుకరణ

**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్:** మండలంలోని నాయకుని తండా ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు మేరావత్ శివ టీం ఆధ్వర్యంలో నాయకుని తండా ఫ్యూచర్ స్టార్ టీం బెంచీలు సోమవారం బహుకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు మేరావత్ ముని నాయక్ హాజరై, వారు మాట్లాడుతూ ఫ్యూచర్ స్టార్ టీం మన ఊరుకి మనం ఏదో చేయాలని తపన తో దాతలుగా ముందుకు వచ్చి స్కూల్ పిల్లలకు సుమారు 50,000 వేల రూపాయల విలువగల 50 బెంచీలు బహుకరించినందుకు వారికి అభినందనలు తెలియజెసినారు.ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లో మరెన్నో చేపట్టాలని టీం ను సూచించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు అంజిబాబు గారిని ఫ్యూచర్ స్టార్ టీం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ నాయకులు బిచ్యాలు నాయక్,నాగేందర్ నాయక్,బిచ్యా నాయక్,శౌరి నాయక్,రంగ సాయి,పాండు,ఫ్యూచర్ స్టార్ టీం రమేష్, కృష్ణ, ముని, రాజశేఖర్, ఉపాధ్యాయులు రాజేష్, తావుర్య, మృదుల, ఆయా బుజ్జి, బురి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు పూర్తి చేయాలి

**ప్రజా పక్షం/వేములపల్లి:** బీమారం సూర్యాపేట రోడ్డు పనులు పూర్తి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని భీమారం సూర్యాపేట రోడ్డు పనులు 8౦స,, లు గడిచిన ఇంకా పూర్తికాకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు వెంటనే కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమాల్ల సీతారాం రెడ్డి, జవ్వాజి సత్యనారాయణయాదవ్, బీజేపీ జిల్లా ఐటి సెల్ కన్వీనర్ కంచుకొమ్ముల వేణు,బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, సీనియర్ నాయకులు బుల్లెదు లవయ్య, మండల నాయకులు మజ్జిగపు రాంరెడ్డి, చక్కని ఉపేందర్, అనిల్, నరేష్, మహేష్ శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత పోరెడ్డి నరసింహారెడ్డి గారి సాయం తో మండలం లోని ఏ పి లింగోటం గ్రామ ప్రైమరీ స్కూల్లో బుక్స్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్ పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు, మాజీ చెరువు గట్టు ధర్మకర్త గడ్డం పశుపతి, 9వ వార్డు సభ్యులు బెల్లి లింగయ్య, బాలల హక్కుల విద్య కమిటీ చైర్మన్ వస్తుప్పల చంద్రయ్య, యూత్ లీడర్ మేడబోయిన కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై డి.అశోక్ అన్నారు. ఆయన సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో అఖిల పక్ష రాజకీయ పార్టీలతో, వివిధ ప్రజా సంఘాలతో ప్రభుత్వ అధికారులలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు పాటించాలని, గణేశ్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదెనని, ప్రతి మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికి నిమర్జనం పూర్తి చేయాలని తెలిపారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతి పొందాలని, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, డిజే లు ఏర్పాటు చేయరాదని, గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని, గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్ల ఏర్పాటు చేసుకోవాలని,గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలీసు తనిఖీలకు సహకరించాలని పాయింట్ బుక్ ఏర్పటు చేసుకోవాలని, మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి 100 కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, విద్యుత్ ఏఈ, రెవిన్యూ అధికారులు రామారావు, సీపీఐ ఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, బిజెపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని, రఘునాథ రాజు, చిర్ర రవీందర్, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ గ్రామాల పెద్దలు, యువజన సంఘాల నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లకు గౌరవ వేతనం అమలు చేయాలి



ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు నెలకు 5 వేల రూపాయల గౌరవ వేతనం, 300 రూపాయ ల కమిషన్ ఇస్తామని హామీ ఇచ్చిందని వెంటనే ఆ హామీని అమలు చేయాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న కమిషన్లు విడుదల చేయాలని కోరుతూ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కోటగిరి సూర్యనారాయ ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదు నెలలుగా రేషన్ కమిషన్ అందక రేషన్ డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, రూ.300 కమిషన్ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు గౌరవ వేతనం అమలు కాలేదన్నారు. అదేవిధంగా గత ఐదు నెలలుగా కమిషన్ పెండింగ్లో ఉందని ఈ నెల 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అని ఈనెల 31లోపు కమిషన్ అందించకపోతే మళ్లీ ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.నల్లగొండ డివిజన్ అధ్యక్షులు సత్తి రెడ్డి , జాఫర్,సముద్రాల యాదయ్య ఆఫీస్,జావేద్, కొడదల యాదయ్య,కొంగరి శీను, సత్యనారాయణ,అశోక్ రెడ్డి, దుర్గా, పద్మ,సంధ్య జిల్లా రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో చితాభస్మం నిమజ్జనం



ప్రజాపక్షం/ఎర్రవల్లి: ఎర్రవల్లి మండలం బీచుపల్లి కృష్ణనది పుష్కర ఘాట్ వద్ద సోమవారం నందమూరి పద్మజ చితాభస్మాన్ని నందమూరి చైతన్య కృష్ణ నిమజ్జనం చేశారు. పూజారి అనిల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కంచర్ల యువసేన నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొం డ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కంచర్ల యువసేన ఉపాధ్యక్షులు జనపాల గణేష్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పదవ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బానోతు రవీందర్, ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ జనపా ల భవాని గణేష్ లు లె ప్రసి కాలనీలోని రోగులకు, కాలనీవాసులకు అన్నదానం చేశారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబికా సిస్టర్, ప్రకాష్, సాయి గౌడ్, బాలకిషోర్, అభి, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి అభినందనలు



ప్రజా పక్షం/నల్లగొండ టౌన్: నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి 52వ జన్మదిన సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే నాయకులు అభిమానులు కార్యకర్తలు వివిధవర్గాల సంఘాల నాయకులు కచర్లను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మర్రిగూడ బైపాస్ రోడ్ లో ఎల్లమ్మ గుడి లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలను క్రేను సహాయంతో స్వామి వివేకానంద విగ్రహం వద్ద గిరిజన నృత్యాలతో కోలాట బృందాల విన్యాసాలతో బ్యాండ్ మేళాలతో భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి,పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, నలబోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు ప్రారంభించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సాల్వాలతో సన్మానించి పూలబోకే లు అందించారు. రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి,చకిలం అనిల్ కుమార్, కటికం సత్తయ్య గౌడ్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,చీర పంకజ్ యాదవ్,మాలే శరణ్య రెడ్డి,నిరంజన్ వలి, కంచనపల్లి రవీందర్రావు,ఎస్కె కరీం పాషా, నారబోయిన బిక్షం,బోనగిరి దేవేందర్,దేప వెంకట్ రెడ్డి,రావుల శ్రీనివాసరెడ్డి ,కందుల లక్ష్మయ్య, జమాల్ ఖాద్రి, రంజిత్, శంషుద్దీన్ అన్వర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు తప్పనిసరిగా అనుమతులు

ప్రజాపక్షం/ ఉండవెల్లి : జోగులంబ గద్వాల జిల్లా ఉన్నతాధికారి ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవాలు జరుపుకునేందుకు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలని ఉండవెల్లి ఎస్సై శేఖర్ ఒక ప్రకటన తెలిపారు. సోమవారం మండలంలోని ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. గ్రామాల్లోనూ డిజె సౌండ్ పెద్ద ఏర్పాటు చేయకుండా విద్యుత్ సరఫరా అనుమతులకు అనుమతులు పొందాలని వారు కోరారు. గ్రామాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు కమిటీ ఏర్పాటు చేసుకుని కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. మట్టి విగ్రహాలని మాత్రమే వినియోగించుకోవాలని కాలుష్యం వాతావరణం లేకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా రాకపోకల్లో అంతరాయం ఏర్పడకుండా అందరి సమన్వయంతో గణేష్ ఉత్సవాలను చేపట్టాలని వారు తెలిపారు. ముస్లింల మిలాద్ ఉన్ నబి పండుగ కూడా ఉన్నందున సమస్య లేకుండా సంప్రదాయ బద్దంగా నడుచుకోవాలని వారు కోరారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీస్ శాఖ ప్రత్యేక చోరువ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## కీడలతోనే మానసిక ప్రశాంతత




ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూల్ లెవల్ ఫెడరేషన్ గేమ్స్ను ఎంపిడివో దేవేందర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విద్యార్థుల ఎంపిక కొరకు అండర్ 14, అండర్ 17 స్థాయిలో రెండు రోజుల పాటు గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రిడల్లో రాణించాలని క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం కలుగుతుందని అన్నారు.ఎంఈవో మన్నె అగ్గిరాములు, ఎస్ఐ తేజం రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తులతో రావొద్దు

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పి నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఎస్పి ఆఫీస్కు, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని సూచించారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## క్రీడల ద్వారా మంచి పేరు సంపాదించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: క్రీడల ద్వారా యువత మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అండర్14, 17 బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించగా ఆయన పాల్గొని ప్రారంబించి మాట్లాడారు. క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మండలానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. ప్రతి పాఠశాలల్లో తప్పనిసరిగా క్రిడలు నిర్వహించాలని, విద్యార్థులను ప్రోత్సహించాలని పీడీలను కోరారు. కార్యక్రమంలో ఎంఈవో లావూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, నాయకులు రవినాయక్, పీడీలు శ్రీనివాస్రెడ్డి, వెంకటరత్నం, మనోహరి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి డిపో కార్యదర్శి డిఎస్ రెడ్డికి నివాళి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి దండా సత్యనారాయణ రెడ్డి (డిఎస్ రెడ్డి) మరణం కార్మిక లోకానికి తీరని లోటని ఏఐటీయూసీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు అన్నారు. డిఎస్రెడ్డి పార్థివ దేహం పై ఏఐటీయూసీ జెండా కప్పి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిసి సంస్థలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఎంప్లాయిస్ యూనియన్లో డిపో కార్యదర్శిగా,రీజియన్ కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కార్మిక వర్గానికి మంచి సేవలు అందించాలని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం,సానుభూతిని వ్యక్తం చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కేసిరెడ్డి, జంగమ్మ, జాబిర్, ఏడి రెడ్డి, సిహెచ్ గురవయ్య, ఎంనందం,బి వెంకటయ్య,పి వై రెడ్డి ,బి శంకరయ్య,కేనారాయణ,ఎస్విరెడ్డి, రామిశెట్టి తదితరులు ఉన్నారు.

## ఓర్వలేకనే వ్యక్తిగత విమర్శలు

ప్రజా పక్షం/నల్లగొండ టౌన్: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యక్తిగత విమర్శలు కాంగ్రెస్ పార్టీ అసహనం,నిరాశకు నిదర్శనం అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ విమర్శించారు. సోమవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను అసలు బీసీనే కాదని మహేష్ కుమార్ గౌడ్ కు ఈ రోజు తెలిసిందా అని ప్రశ్నించారు. సంజయ్ కౌన్సిలర్ స్థాయి నుండి మొదలుకొని పార్లమెంట్ సభ్యులుగా ఎదిగిన మార్గాన్ని మీరు ప్రశిస్తున్నారా లేక వారి ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నారా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి వ్యక్తుల పట్ల వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

# సుధాకర్‌రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి





ప్రజాపక్షం/చింతకాని : పేద ప్రజల కోసం నిరంతరం తపించి , కమ్యునిస్టు పార్టీని కుటుంబంగా భావించి అసువులు బాసిన క్రామేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యలయంలో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక కర్షక పీడిత జనావళి కోసం సుధాకర్‌రెడ్డి త్యాగాలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలే చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతియ అధ్యక్షులుగా, రెండు సార్లు నల్గొండ పార్లమెంటు సభ్యులుగా పనిచేసి పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు సుధాకర్‌రెడ్డి అనిఅన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ ఉద్యమనిర్మాణంలో కీలకపాత్ర పోషించాడన్నారు. గొప్ప మేధావిని కోల్పోవడం భాధాకరమని ఆయన మరణం చాలా భాదకరమన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు , సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, రైతు సంఘం జిల్లా కోశాధికారి దొబ్బల వెంగళరావు, వ్యకాస నాయకులు సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, వేముల జానకిరామయ్య, కొల్లి రవి, మాజీఎంపీటీసీ నారపోగు హేమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయల గురువమ్మ సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/కామేపల్లి: మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు, కామేపల్లి మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి గురువమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం తాళ్లగూడెం గ్రామంలోని వారి నివాస గృహంలో గురువమ్మ దశ దిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఏపూరి లతాదేవి, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, వెంకట కృష్ణ, షేక్ సలీం, ఖమ్మం డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి, కొండాయిగూడెం పిఎసిఎస్ ఛైర్మన్‌లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు గురువమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువమ్మ మృతి సిపిఐకి తీరని లోటని, పార్టీకి ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సిపిఐ శ్రేణులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు

# ఆ సారు కొందరితోనే మాట్లాడతారు..!

## అంతా ఆయన ఇష్టమే

ప్రజాపక్షం/పాల్వంచ : ఆ సారుకు అందరితో మాట్లాడటం ఇష్టం ఉండదు. కొందరితోనే మాట్లాడటానికి ఆయనకు తీరిక ఉంటుంది. వారు ఎంచుకొన్న వారే వారికి అతి ముఖ్యులు. మిగతా వారు ఆయన కంటికి కనిపించరు. వారితో మాట్లాడరు. అందుకే ఆయన అందరి వాడు కాదని కొందరి వాడేనని అంటున్నారు. ఆయనకు ఫోన్ చేయాలంటేనే హడలెత్తి పోతుంది. ఇదీ పాల్వంచ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తీరు. ఈ నెల శుక్రవారం, 24వ, తేదీన ఓ ఆదివాసీ గిరిజన యువతిపై అఘాయిత్యానికి పాల్పడి అర్ధరాత్రి చర్ల మండలం నుండి ఆటోలో తీసుకొచ్చి పాల్వంచ జగన్నాథపురం గ్రామంలో వదిలేసి వెళ్ళారు. మెళుకువ వచ్చిన ఆ యువతికి తానున్న ప్రదేశం ఎక్కడుందో అర్థం కాలేదు. తన పరిస్థితి చూస్తే ఒంటిపై గాట్లు ఉన్నాయి. అపుడు తనపై అత్యాచారం చేసినట్లు గుర్తించినది. దీనితో ఆమె వేదన వర్ణనాతీతం . గమనించిన స్థానికులు బాలికా సంరక్షణా కేంద్రానికి తరలించారనేది పాఠకులకు విదితమే. ఈ విషయంపై పలుమార్లు గ్రామీణ పోలీసులను వివరణ కోరగా ఒకసారి విచారం చేస్తున్నామని అన్నారు. ఆలస్యం అవుతున్నదని అన్నారు. మరోసారి గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌కి ఫోన్ చేయగా సెలవులో ఉన్నట్లు తెలిపారు. దీనితో హెడ్ కానిస్టేబుల్‌కు చేయగా సిఐని అడిగి తెలుసుకోండి అన్నారు. వెంటనే సిఐకి ఫోన్ చేయగా ఎవరితోనో మాట్లాడుతున్నట్లుగా బిజీ టోన్ వచ్చింది. ఆ తరువాత పది నిమిషాలకు చేయగా ఫోన్ కట్ చేశారు. మరో పది నిమిషాల తరువాత చేస్తే ఫోన్ రింగయ్యింది కానీ లిఫ్ట్ చేయలేదు. ఇంకోసారి చేయగా మద్యలోనే కట్ చేసారు.ఇలా చేస్తున్న క్రమంలో మద్య మద్యలో ఆయన మరొకరితో మాట్లాడటం తెలుస్తోంది. అనంతరం మెసేజ్ చేసినా తిరుగు సమాధానం ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఉన్నారు. ఆయన ఇష్టం ఉన్న వారితోనే మట్లాడతారని, లేకుంటే మాట్లాడరని తెలుస్తోంది. ఓ బాద్యత గల ఉద్యోగంలో ఉన్నారని, ఆయన ప్రజలకు కావలసిన అధికారి అంటూ ప్రభుత్వం 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండటానికి, ప్రజలకు అందుబాటులో ఉండటానికి, అవసరాలు తీర్చటానికి ప్రత్యేక ఫోన్ నెంబర్‌ను ఇచ్చింది. కానీ అట్టి ఫోన్‌కు సామాన్యులు ఫోన్ చేస్తే ఎంత మాత్రం సమాధానం ఇవ్వరని తీవ్రమైన ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అధికారి తీరుతో పలువురు పెదవి విరుస్తున్నారు. కొందరితోనే మాట్లాడటం, ఇంకొందరితో మాట్లాడకపోవటం వంటివి ప్రజా జీవితాని దగ్గరగా ఉండే ఉద్యోగులకు తగవని అంటున్నారు. నేటి ఆధునిక రోజుల్లో జనం వింత పోకడలకు అలవాటు పడుతున్నారు. అందులో మంచి ఉన్నప్పటికీ కొందరు చెడు వ్యసనాలకు లోనై పలు అఘాయిత్యాలకు పాల్పడటం మనం రోజూ చూస్తూనే ఉన్నాం. వింటూనే ఉన్నాం. అలాంటి సంఘటనలు జరిగినపుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎవ్వరైనా ప్రయత్నం చేస్తారు. జరుగుతున్న ఆపదలో కాపాడేది ఒకే ఒక్కరు. వారే పోలీసులు, ఇక వారే ఫోన్ చేస్తే మాట్లాడకుండా ఉండటం చాలా ఇబ్బంది కరంగా మారుతుందని అంటున్నారు. సోమవారం గిరిజన యువతి పై జరిగిన దారుణ సంఘటన పై పలు మార్లు ఫోన్ చేసినప్పటికి స్పధించకపోవటం బాదాకరం. ఇప్పటికైనా అధికారి తీరు మార్చుకోవాలని అంటున్నారు. కొందరి వాడు కాదని అందరి వాడుగా ఉండాలని కోరుచున్నారు. కాగా గిరిజన యువతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లూరి జిల్లా గొల్లడపు గ్రామానికి చెందిన యువతిగా తెలిసింది. చత్తీస్‌గఢ్ బోదగుడిలో ఉన్న తన పిన్నిగారింటి నుండి ట్రాలీ ద్వారా కుంటకు వచ్చింది. అక్కడ నుండి చట్టి గ్రామానికి ఆటోలో చేరుకొంది. అక్కడ నుండి తీసుకొచ్చిన ఆటో డ్రైవర్లు పాల్వంచ జగన్నాథపురం గ్రామంలో వదిలేసినట్లు సమాచారం. ఇదే కేసులో ఆటోను సంభందిత అధికారులు కనుగొన్నారని ఇద్దరు నిందితుల్లో ఒకరిని తెలుసుకొన్నట్లు తెలుస్తోంది. ఇబ్బ విషయంపై సిఐ ద్వారా తెలుసుకోవటానికి పలుమార్లు ఫోన్ చేసినప్పటికి అందుబాటులోకి రాకపోవటం విచారకరం.

**అందుబాటులోకి రాని డిఎస్‌పి :**

ఈ విషయంపై డిఎస్‌పి సతీష్ కుమార్ వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

# ఘనంగా మధిర ప్రెస్ క్లబ్ ప్రమాణస్వీకార మహోత్సవం



ప్రజాపక్షం/ మధిర : మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా నాయకులు పాపినేని రామన్నయ్య, మండల కార్యదర్శి మందా సైదులు, బిజెపి జిల్లా నాయకులు కుంచం కృష్ణారావు, పలువురురాజకీయ నేతలు, ప్రముఖులు, అధికారులు పాల్గొని మాట్లాడారు. సమాజంలో జర్నలిస్టుల సేవలు ఎంతో విలువైనవని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయటంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అలాంటి జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీకి ఘన సన్మానం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుజ్జు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్‌రావు, గౌరవ సలహాదారుడు తమ్మారపు బ్రహ్మం, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సహాయ కోశాధికారి యడవల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి ఎ.అర్జున్, సహాయ కార్యదర్శులకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మధిరలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న ఇండ్లస్థలాలు, ఇళ్ల మంజూరు విషయంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవ తీసుకోవాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ,ఇళ్లు ఇవ్వాలని, అదేవిధంగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారంఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపల్ కమిషనర్‌గా గురులింగం బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ కమీషనర్గా గురులింగం సోమవారం బాధ్యతలు చేపట్టారు. నల్గొండ జిల్లా నడికొండ మున్సిపాలిటీలో కమీషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వైరా మున్సిపాల్ కమీషనర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపాల్ మేనేజర్ సుధాకర్, ఇతర సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. మున్సిపాల్ కమీషనర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం పలువురు ఉన్నతాధికారులు కలిశారు.

# రెండు లక్షలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలి

-లాటరీ పద్దతిలో ప్లాట్ల కేటాయింపు

-రాజీవ్ స్వగృహ జలజ టౌన్‌షిప్‌పై కలెక్టర్ సమావేశం






ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : రాజీవ్ స్వగృహ జలజ టౌన్‌షిప్‌లో ప్లాట్ల కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30లోపు రెండు లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సిఈ భాస్కర్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్‌షిప్‌పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్‌షిప్ ప్రాజెక్టు 9.22 ఎకరాల్లో నిర్మించిన ఎనిమిది టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ప్లాట్లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని గజం భూమి రూ. 1150 ధర నిర్ణయించామన్నారు. ఉద్యోగులకు లాటరీ పద్ధతిన ప్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. సొంత ఇల్లు కావాలన్న ఆసక్తి ఉన్న ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కళను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూతో టవర్స్ బాగున్నాయన్నారు. ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటి పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు కూడా ఉండదని తెలిపారు. టౌన్‌షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, అన్ని రకాల అనుమతులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, డిఆర్‌డివో సన్యాసయ్య, టిజివో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాపక్షం/చంద్రుగొండ: రైతులకు యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధారా బాబు విమర్శించారు. సోమవారం స్థానిక రైతు వేదికలో రైతులతో కలిసి నిరసన తెలిపి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారి వినయ్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటనారాయణ, భూపతి రమేష్, సురా వెంకటేశ్వర్లు, మేడ మోహన్‌రావు, రాఘవులు, శ్రావణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.